epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దిన పత్రిక




సంపుటి : 01 | సంచిక : 35 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | గురువారం, 01 జనవరి 2026 | పేజీలు : 3



# ఎన్నికల పనులు పరిశీలించిన కలెక్టర్



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ బుధవారం జనగామ మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న ఎన్నికల సంబంధిత పనులను పరిశీలించారు. ఓటర్ల వార్డ్ మ్యాపింగ్, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు సక్రమంగా మ్యాప్ కావాలని, ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని అధికారులకు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు.

## సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలపై పోలీసుల హెచ్చరిక

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** సోషల్ మీడియా వేదికగా ఎవరైనా ఇతరులపై వ్యక్తిగత దూషణలు, అసత్య ఆరోపణలు, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయడం చట్టవిరుద్ధమని చేర్యాల సీఐ ఎల్.శ్రీను స్పష్టం చేశారు. సోషల్ మీడియాను బాధ్యతతో వినియోగించాలన్నారు. వ్యక్తిగత జీవితాలపై దాడులు, అభ్యంతరకర పోస్టులు, ఫోటోలు, వీడియోలు షేర్ చేయడం ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ చట్టాలు, ఐటీ యాక్ట్ నిబంధనల ప్రకారం నేరంగా పరిగణించబడే అంశాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి పుకార్లు నమ్మకుండా, అభ్యంతరకర కంటెంట్‌ను షేర్ చేయకూడదనీ. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని కోరారు.





## మల్లన్న దేవాలయంలో బహిరంగ వేలం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం నందు అన్నదానం సత్రం ఎదురుగా ఉన్న పార్కింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న షాప్ నంబర్ 3, 4 ,6 ,7 ,8 ,9 లకు ఈ నెల 8న సీల్డ్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు ఈవో తెలిపారు. ఆసక్తి గలవారు షెడ్యూల్ కొరకు రూ.2 వేలు బుకింగ్ కార్యాలయం నందు చెల్లించి 6వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించగలరని ఆలయ ఈవో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలిపారు.



## కేంద్ర మంత్రి సమక్షంలో బీజేపీలో చేరిక

**అక్కన్నపేట, మన చౌరాస్తా :** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, అక్కన్నపేట మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కెప్టెన్ చౌడుతాండ ఉపసర్పంచ్ గూగులోతు అర్జున్ నాయక్‌తో పాటు వార్డు సభ్యులు నూనావత్ దత్తాత్రేయ నాయక్, స్థానిక నాయకుడు ధారావతు లింగ్య నాయక్ బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు నూనావత్ మోహన్ నాయక్, లావుడ్య రైనా నాయక్, భూక్యా సుధాకర్, మైసమ్మ వాగు తండా మాజీ సర్పంచ్ సందబోయిన కుమార్, బూత్ అధ్యక్షులు భూక్యా ప్రవీణ్ కుమార్, బానోతు సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి కలిసి పనిచేస్తామని కొత్తగా చేరిన నాయకులు తెలిపారు.

## వీరభద్ర స్వామి హుండీ ఆదాయం రూ.8.68 లక్షలు



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం నాడు దేవాలయ శాఖ అధికారులు హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీ లెక్కింపులో నోట్ల రూపంలో రూ.8,04,270, నాణేల రూపంలో రూ.64,472 మొత్తం కలిపి రూ.8,68,742 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. లెక్కించిన మొత్తాన్ని యూనియన్ బ్యాంకులో జమ చేశారు. ఈ కార్యక్రమంలో దేవదాయ ధర్మాదాయ శాఖ హనుమకొండ డివిజన్ పరిశీలకులు అనిల్, గ్రామ సర్పంచ్ సిద్ధమల్ల రమా రమేష్, ఉప సర్పంచ్ తాళ్లపల్లి యాదగిరి, వార్డు సభ్యులు, గ్రామ ప్రముఖులు, పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అలాగే రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు, అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది హాజరయ్యారు

# గుంతల రోడ్డుకు మరమ్మతులు చేయాలి



**హుస్నాబాద్, మన చౌరాస్తా :** బుధవారం నాడు బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి హుస్నాబాద్ పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి పెద్ద గుంతలను పూడ్చాలని నిరసన తెలిపారు. నిత్యం రద్దీగా వాహనాలు నడిపే వాహనదారులు నరక యాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 3 నెలల క్రితం భారీ వర్షాలకు రహదారిపై పెద్ద గుంతలు పడి, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి పూట వారి వాహనాలు గుంతలో పడి గోర ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారుల తాత్సారం, నిర్లక్ష్యం మూలంగా అనేక మంది వాహనదారుల వాహనాలు పడైయి, మెకానిక్ షెడ్ కు పోతున్నాయి. హుస్నాబాద్ శాసనసభ్యులు, మంత్రి పొన్నం ప్రభాకర్ గారు నిత్యం హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే మార్గంలోనే గుంతలు ఉన్నాయి, మంత్రి గారికి వాహనదారుల ఇక్కట్లు కనిపిస్తాలేవా అని ప్రశ్నిస్తున్నాము. 4 వరుసల రహదారి మంజూరైందని ప్రభుత్వం చెప్పిన, పనుల్లో పురోగతి లేదని విమర్శించారు. వెంటనే నిత్యం రాకపోకలు సాగే రహదారి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో హుస్నాబాద్ ప్రజలందరితో కలిసి ఆందోళన చేపడతామని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నియోజకవర్గ ఇన్చార్జి కవ్వ వేణు గోపాల్ రెడ్డి, బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి పాల్గొన్నారు.




## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణంలో ప్రముఖ లక్ష్మి శ్రీనివాస ప్లైవుడ్ అండ్ హార్డ్వేర్ షాపు యాజమాన్యం వేములూరి రాజేంద్రప్రసాద్ తమ కస్టమర్ల, కార్పెంటర్ మిత్రుల ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దీగోజు నరసింహ చారి, దీగోజు సాంబాచారి, బత్తోజు సిద్ది రాములు, చెల్లోజు. నవీన్ కుమార్, కాసోజు సంతోష్, సుత్తోజు వీరాచారి, ముమ్మాడి గణేష్, సిద్దోజు రమేష్, బత్తోజు వీరచారి, మాజోజు సత్యనారాయణ, పడకంటి శ్రీరాములు, మందోజు నరసింహ చారి మొదలగు వారు పాల్గొన్నారు.

# వారివి కపట నాటకాలు



**హైదరాబాద్, మన చౌరాస్తా :** ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అక్రిడిటేషన్ రగడకు కారణం ప్రభుత్వం కాదు.. దశాబ్దాలుగా వ్యవస్థను శాసిస్తున్న కొన్ని యూనియన్ల స్వార్థమే. గత బి. ఆర్. ఎస్. ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా పెదవి విప్పని, పాదం కదపని నాయకులు.. ఇప్పుడు చేస్తున్న ధర్నాలు కేవలం 'కపట నాటకాలు' మాత్రమే. కానీ రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మాత్రం జర్నలిస్టుల పట్ల అత్యంత సానుకూలంగా ఉంది.. అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ స్పష్టం చేసింది. మంగళవారం సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన అనంతరం టి.ఎస్. జే.యు. నాయకులు మాట్లాడుతూ 'గత ప్రభుత్వ హయాంలో జర్నలిస్టు నిధులు పక్కదారి పడుతున్నా, ఇన్సూరెన్స్ ఆగిపోయినా చోద్యం చూసిన కొన్ని సంఘాలు.. ఇప్పుడు తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రభుత్వంపై బురద చల్లుతున్నాయి. జీవో రూపకల్పనలో లోపాలకు కారణం ఆ సంఘాల తప్పుడు సలహాలే. ఇప్పుడు జర్నలిస్టులు తిరగబడేసరికి.. ప్లేట్ ఫిరాయించి ఆందోళనల పేరుతో కొత్త డ్రామాలు ఆడుతున్నాయి. జర్నలిస్టులు ఈ మోసాన్ని గమనించాలి" అని టి.ఎస్. జే.యు.హెచ్చరించింది."జర్నలిస్టుల సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందన చాలా సానుకూలంగా ఉంది. అర్హులైన జర్నలిస్టులకు అన్యాయం చేయడం ప్రభుత్వ ఉద్దేశం కాదని, గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు" అని తెలిపారు. కార్యక్రమంలో టి.ఎస్. జే.యు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని , ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల, ఆర్గనైజింగ్ సెక్రటరీ క్రాంతి పాల్గొన్నారు.




# టిఫిన్ సెంటర్ ప్రారంభం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** కొమురవెల్లి మండలం గురువన్నపేట స్టేజి దగ్గర అఖిల్ టిఫిన్ సెంటర్ ను సర్పంచ్ జహంగీర్ గౌడ్ ప్రారంభించారు. నూతన సర్పంచి అయిన బుడిగే జాంగిర్ గౌడ్ గారిని ఆహ్వానించి వారి చేతిలో మీదిగా రిబ్బన్ కటింగ్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ

దుల్మిట్ట, మన చౌరాస్తా : జాలపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మి సాగర్ నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రామ ప్రజలకు, కార్యకర్తలకు, అభిమానులకు 2026 సంవత్సర క్యాలెండర్ ని వితరణ చేయడం జరిగినది. వరలక్ష్మి సాగర్ గారు మాట్లాడుతూ జాలపల్లి గ్రామ ప్రజలు మా కుటుంబ సభ్యులతో సమానంగా మేము వారిని ఎల్లవేళలా భావిస్తామని వారికి ఎలాంటి సమస్యలైనా ఎదురైనా అండదండగా ఉండి పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు వచ్చే నూతన సంవత్సరంలో నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగులపల్లి కుమార్, కొత్తగా ఎన్నుకోబడిన వార్డు సభ్యులు ఉన్నారు.



# విబిజి రాం చట్టానికి వ్యతిరేకంగా నిరసన



**మద్దూరు, మన చౌరాస్తా :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టం 2005 ను కేంద్ర ప్రభుత్వం విబి జి రామ్ జి చట్టం 2005 గా పేరు మార్చడాన్ని నిరసిస్తూ సిపిఎం మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మద్దూరు మండల కేంద్రంలో చట్టం ప్రతులను దహనం చేయడం జరిగినది. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ గ్రామాలలో కూలీలు పనులు లేక పట్టణాలకు వలస పోతున్నారని సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించి 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించామని ఈ చట్టంతో గ్రామాలలో ఉపాధి దొరికిందని గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని దీనిని నీరు గార్చడం కోసం చట్టాన్ని తొలగించడానికి చాప కింద నీరు లాగా బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అందులో భాగంగానే చట్టాన్ని పేరు మార్చిందని తెలిపారు ఇప్పటికైనా ఈ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని ఈ ఘటనపై గ్రామాలలో ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి MD షఫీ మండల కమిటీ సభ్యులు నారదాసు కనకయ్య, వేల్పుల విజయ్ ,నాయకులు ఇరుమల్ల రమేష్, సూరంపల్లి కనకరాజు, అల్ల మల్లయ్య, చెంచల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# గౌరవ వేతనం గ్రామాభివృద్ధికి కేటాయిస్తా

## రంగయపల్లి సర్పంచ్ మండల రజిత మహేష్

**భీమదేవరపల్లి,మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రంగయపల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని సర్పంచ్ మండల రజిత మహేష్ తెలిపారు. ఈ మేరకు తనకు రానున్న సర్పంచి గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామ అభివృద్ధికి కేటాయిస్తానని హామీ ఇస్తూ బుధవారం జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని రంగయపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్‌ను కోరారు. గ్రామాభివృద్ధికి తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని తెలిపారు. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ గ్రామాభివృద్ధికి సమిష్టిగా ముందుకెళ్లాలని సూచిస్తూ అవసరమైన సహకారం తప్పకుండా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎలబోయిన రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చవ్వాల బుచ్చయ్య, మాజీ ఎంపీటీసీ సట్ల రఘుపతి, జిమ్మల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక అసమానతలను తొలగించాలి

**మద్దూరు, మన చౌరాస్తా :** మండలంలోని రేబర్తి గ్రామపంచాయతీ కార్యాలయము వద్ద పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా పౌర హక్కులు, మూఢనమ్మకాలు అంటరానితనము , కుల, మత, వర్గ బేధము లేకుండా ఎటువంటి వివక్షత చూపకుండా అందరిని సమానంగా చూడాలని SI షేక్ అసిఫ్, RI రమేష్ అవగాహన కల్పించారు. రాజ్యాంగము కల్పించిన ప్రాథమిక హక్కులను భంగం కలిగించరాదని ఒక వేళ కలిగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఇట్టి అవగాహనా సమావేశం యందు ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది నూతనంగా మద్దూరు మండలానికి వచ్చిన S.I షేక్ అసిఫ్ రేబర్తి గ్రామపంచాయతీ నూతన ఎన్నిక కాబడిన పాలక వర్గ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమము యందు ఉపసర్పంచ్ శ్రీ బియ్య రమేష్, వార్డ్ సభ్యులు వద్యానం మహేష్, ఎర్రబచ్చల శ్రీకాంత్, అంకం సోమశేఖర్, జాజాల స్రవంతి రాజు, బోడపట్ల నరేష్, శివరాత్రి సుమలత సంపత్,కడవేరుగు మహేశ్వరి మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, గ్రామ పరిపాలన అధికారి రాజేందర్ , ఫిల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఐకేపీ మహిళలు జయమ్మ, సరస్వతి, పరమేశ్వరి, ఆశ కార్యకర్తలు యశోద, కవిత, కనక లక్ష్మి గ్రామస్థులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** సదరమ్-UDID పెండెన్సీ అంశాలపై రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ (SERP) సీఈఓ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ (జూమ్ మీటింగ్)లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ పాల్గొన్నారు. సదరమ్ అంచనాలు, UDID కార్డుల పెండింగ్ కేసులు, ఆన్‌లైన్ అప్లోడింగ్, డెమోగ్రాఫిక్ వివరాల సవరణ, స్లాట్ బుకింగ్ హాజరు లేమి, వైకల్యం అంచనాకు హాజరుకాని కేసులు, అప్డేట్ సదరమ్ కేసులు, అలాగే UDID వెయిటింగ్ లిస్ట్ అంశాలపై విపులంగా చర్చించారు.


Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**